www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

వలస ఓటర్లకు గాలం

- ఓటుంటే ఎక్కడున్నా రావాలని విజ్ఞప్తులు
- వచ్చి వెళ్ళే ఖర్చులు భరిస్తామని భరోసా
- స్థానికంగా బంధువులతో మంతనాలు

వచ్చే నెల 13న జరగనున్న శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో గెలిచేందుకు పోటీలో ఉన్న పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు శత విధాలా ప్రయాత్నాలు చేస్తున్నారు. ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకం కావడం, పదులు, ఒకట్ల తేడాతోనే గెలుపోటములు ఉండడంతో ఓటరు లిస్టులో పేరున్న ప్రతి ఓటరు వద్దకు వెళుతున్నారు. వలస పోయిన వారి అడ్రస్ తెలుసుకుంటూ ఫోన్లు చేస్తున్నారు. పోలింగ్ కల్లా వచ్చి ఓటేస్తే రానుపోను ఖర్చులు భరిస్తామంటూ చెబుతున్నారు. వారు వచ్చేలా స్థానికంగా ఉన్న బంధువులతో మాట్లాడుతున్నారు.

ప్రజాశక్తి-రాజోలు

మున్సిపాలిటీ, నగర పంచాయతీ, గ్రామ పంచాయితీ ఆయా వార్డుల్లో ఓటు ఉండి వలస పోయిన ఓటర్లకు గాలం వేస్తున్నారు. రెండు, మూడు నెలల కింద ఇతర ప్రాంతాలు, పట్టణాలకు వలస వెళ్లిన వారి వివరాలను ఓటరు లిస్టలతో సేకరిస్తున్నారు. 13న జరిగే పోలింగ్ కోసం రావాలంటూ అభ్యర్థులు ఫోన్లు చేస్తున్నారు. రాను పోను ఛార్జీలు తామే భరిస్తామని హామీలు గుప్పిస్తూ ఎంతకైనా ఖర్చుకు వేనకాడేది లేంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు. తాను గుర్తింపు పొందిన పార్టీ నుంచే బరిలో ఉన్నామంటూ వారి బంధువుల ద్వారా ఫోన్ చేయించి వివరాలు సేకరిస్తున్నారు. ఒక్కో ఓటుకు రూ.2000 ఖర్చు చేసేందుకు కూడా వెనకాడడం లేదు. తమ బంధువుల ద్వారా ఫోన్ వివరాలు సేకరిస్తూ ఎవరు చెపితే ఓటు వేస్తారో వారితో చెప్పించి మరీ ఫోన్‌లు చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లను రప్పించేందుకు కొంత డబ్బును వారి ఇంట్లో ముట్టజెపుతూ ఓటు వేసేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటరుగా ఉన్న వ్యక్తి ఎవరితో చెప్పిస్తే వింటాడో వారి ద్వారా ఫోన్ చేయిస్తూ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎంతకైనా తెగించి మద్యం, డబ్బు ఎర చూపుతున్నారు. డ్వాక్రా గ్రూపులకు, కుల సంఘాలకు పెద్ద ఎత్తున నజరాలను ముట్టజెప్పే



ప్రయత్నంలో ఉన్నారు. అధికార పార్టీ మినహా ఇతర పార్టీల అభ్యర్థులు కూడా తామేమీ తక్కువ కాదని ఆఫర్లు ప్రకటిస్తున్నారు. తాను తప్పనిసరి గెలిచేందుకు అవకాశాలు న్నాయని కుటుంబ సభ్యులతో ఫోన్‌లు చేయిస్తూ ఓటేయాలంటూ వేడుకుంటున్నారు. దీని కోసం అన్ని పార్టీల అభ్యర్థులు ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 5 ఓట్లకు పైబడి ఉంటే ప్రత్యేక వాహనం కూడా ఏర్పాటు చేస్తామని వచ్చి ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు. వలస వెళ్లిన వారి ఓటు తీసేయకుండా జాగ్రత్త పడుతూ ఓట్లు తొలగించకుండా తానే చూసానని, తప్పకుండా తనకు ఓటు వేయాలని ఫోన్ చేసి అర్థిస్తున్నారు. కుల పెద్దల వారికి ఫోన్‌లు చేయించి కుల కట్టుబాటు దాట వద్దంటూ సూచిస్తున్నారు. ఎన్నికలకు ముందు రోజు రావాలని వెడుకుండున్నారు. ఆయా వార్డులో ఒక్కొక్క ఓటు కీలకం కావడంతో ఓటరు జాబితా సేకరించి ఎవరికి ఎన్ని ఓట్లు పడతాయో సమాచారాన్ని సేకరిస్తున్నారు.

మీరు సిద్ధం కండి మేం చూసుకుంటాం.!

విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం చాలామంది తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, దిల్లీ తదితర రాష్ట్రాలకు అనేక మంది వెళ్లారు. ఇక మన రాష్ట్రంలోనే తిరుపతి, నెల్లూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో ఎంతోమంది ఉంటున్నారు. అలాంటి వారికి అభ్యర్థులు ఫోన్లు చేస్తున్నారు. అక్కడి నుంచి మీరంతా రండి. మీకు కావాల్సిన ఏర్పాట్లన్నీ మేమే చూసుకుంటాం. రవాణా ఖర్చులు భరిస్తామంటూ ఇప్పటికే కబురు పంపించారు. కుటుంబ సభ్యులను ప్రసన్నం చేసుకొని పిలిపించే ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా చేజారిపోకుండా వ్యూహాలు రచిస్తున్నారు. దీంతో ఎలాగైనా ఓటేసి రావాలన్న తలంపుతో చాలామంది రావడానికి సుముఖత చూపుతున్నారు. ఇప్పటి నుంచి బస్సు, రైలు, విమాన ప్రయాణం కోసం రిజర్వేషన్ ఖరారు చేసుకుంటున్నారు. మరోవైపు ఒకే ప్రాంతంలో ఎక్కువమంది ఉంటే ప్రత్యేక వాహనాలు ఏర్పాట్లు చేస్తామని అభ్యర్థులు, నాయకులు కబురు పెడుతున్నారు. దీంతో చాలామంది సొంతూళ్లకు వస్తున్నట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతోంది. వలస ఓటర్లంతా పల్లెటూర్లకు చేరుకుని 2లో..

పెన్షన్ల చెల్లింపుపై ఉన్నతాధికారుల సమీక్ష

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

సామాజిక పెన్షన్స్ పంపిణీపై ఆదివారం విజయవాడ నుంచి పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కలెక్టర్లు, డిఆర్‌డిఎ, బ్యాంకు అధికారులతో ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ మాధవీలత, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివి.మూర్తి, డిఎల్‌డిఒ పి.వీణాదేవి, ఎల్‌డిఎం‌డివి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 2,42,000 మంది సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కోసం రూ.72 కోట్ల మేర మే 1వ తేదీన సామాజిక భద్రత పెన్షన్ల చెల్లింపునకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా మే 1వ తేదీ సెలవు రోజు అయినా చెల్లింపులు జరిగేలా రాష్ట్ర స్థాయి అధికారులూ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వికలాంగులు, అనారోగ్య కారణాల రీత్యా, సైనిక కుటుంబాల తదితర ప్రత్యేక కేటగిరీ కింద గుర్తించిన వారికి ఇంటి వద్దనే చెల్లింపు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఏప్రియల్ 30వ తేదీన నగదు ఉపసంహరణ కోసం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. సచివాలయం సిబ్బంది ద్వారా మే 1, 2 తేదీల్లో చెల్లింపులు జరుపుతారని మాధవీలత తెలిపారు. మిగిలిన వారికి వారి బ్యాంకు ఖాతాలకు మే ఒకటవ తేదీన బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామన్నారు. నగదు బదలీ (డిబిటి) ద్వారా ఆయా పెన్షన్‌దారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామనితెలిపారు. నేరుగా పెన్షన్‌దారుల ఖాతాలో జమ చేసిన పెన్షన్ మొత్తం డిజిటల్ మోడ్, బ్యాంకు కలెక్షన్ సెంటర్, ఎటిఎంల ద్వారా నగదు ఉపసంహరణ చేసుకోవచ్చని తెలిపారు. సాంకేతిక పరమైన కారణాల వల్ల పెన్షన్ సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమకాని ఎడల అటువంటి వారిని గుర్తించి సచివాలయ సిబ్బంది ఇంటి వద్దనే మే 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు చెల్లింపులు జరుపుతారని మాధవీలత తెలిపారు. ఎవరూ పెన్షన్ల కోసం సచివాలయాలకు రావద్దని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఆమేరకు నగపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్, ఎంపిడిఒలు పురపాలక సంఘాల కమిషనర్లు, డివిజనల్ అభివద్ధి అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

నేడు పిసిసి ఛీఫ్ షర్మిళ బస్సు యాత్ర

ప్రజాశక్తి కొవ్వూరు రూరల్

పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల చేపట్టిన బస్ యాత్ర సోమవారం రాజమహేంద్రవరం చేరుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి తెలిపారు. కొవ్వూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె ఆదివారం యాత్ర వివరాలు వెల్లడించారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు కాతేరు, మల్లయ్యపేట మీదుగా కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని డీలక్స్ సెంటర్ చేరుకుని అక్కడ నిర్వహించే సభలో షర్మిళ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఎపి సెట్ పరీక్షా కేంద్రాల్లో విసి పరిశీలన

ప్రజాశక్తి-రాజానగరం

రాజమహేంద్రవరం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ పరీక్షా కేంద్రాలను నన్నయ యూనివర్శిటీ విసి ఆచార్య కె.పద్మరాజు ఆదివారం పరిశీలించారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి, ఎస్‌కె ఉమెన్స్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు అందించారు. దీనికి సంబంధించిన వివరాలను విసి తెలియజేశారు. రాజమహేంద్రవరం పరిధిలో 6,854 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 5,452 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. రాజమహేంద్రవరం రీజినల్ పరిధిలోని 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్స్ పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రీజనల్ కో ఆర్డినేటర్ ఆచార్య వై శ్రీనివాసరావు, అసిస్టెంట్ రీజనల్ కో ఆర్డినేటర్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న విసి పద్మరాజు

ఎపి సెట్‌కు 724 మంది విద్యార్థుల హాజరు

గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎపి సెట్ పరీక్షా కేంద్రంలో 724 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జయానంద కుమార్ తెలిపారు. గైట్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి 900 అభ్యర్థులను కేటాయించగా 2లో..

కార్టూన్'నిజం'

తిరుమలలో సదస్సుకు భారీగా తల్లిదండ్రులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం గ్రామీణం కాతేరులో తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అనూహ్య స్పందన లభించిందని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ఈ సదస్సుకు సుమారు 14 వేల మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ పిల్లలు వేసవి సెలవుల్లో కొంత సమయాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకొనేందుకు, కొంత సమయాన్ని ఆర్ట్స్, క్రాఫ్ట్స్ లాంటి వివిధ కళలను అభ్యసించటానికి కేటాయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ పిల్లలు భవిష్యత్తులో ఐఐటి, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి కళాశాలల్లో విద్యనభ్యసించాలంటే స్కూల్ స్థాయి నుంచే ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ అవసరంపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీదేవి మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుకరిస్తారని, తల్లిదండ్రులే వారికి రోల్ మోడల్లా ఉండాలని, ప్రతి తల్లీ తమ పిల్లలను సరైన మార్గంలో పెంచినట్లయితే సమాజమంతా ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉంటుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు పుస్తకాలకన్నా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు ఎక్కువగా అలవాటు పడ్డారని, వారికి పుస్తకాలతో కన్నా మొబైల్‌తో ఎక్కువ సమయం గడిపితే జరిగే నష్టం గురించి తల్లిదండ్రులు వివరించాలని తెలిపారు. ఈ సదస్సులో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరి, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు కె.చలం, జి.వనజ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న తిరుమలరావు

డొక్కా సీతమ్మకు ఘన నివాళి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలకు , చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న విజయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డొక్కా సీతమ్మ 116 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం వైయస్సార్ పార్కులో సీతమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రతి ఏటా ఆ మహా తల్లి పేరున విజయం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులమైన తాము సుమారు 200 మంది వద్దులకు అనాథలకు అల్పాహారం, మరియు అన్నదాన కార్యక్రమం, మజ్జిగ వితరణ కార్యక్రమం లాంటివి మరియు దుప్పటి, దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. **అమలాపురం** సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భూపయ్య అగ్రహారం రుద్రరాజు కాంప్లెక్స్ లో డొక్కా సీతమ్మ తల్లి వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత డొక్కా సీతమ్మ చిత్రపటానికి రుద్రరాజు ఉషాకుమారి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రముఖ కవి నల్లా నరసింహమూర్తి రచించిన డొక్కా సీతమ్మ తల్లి వచన కావ్యం ద్వితీయ ముద్రణ ను నాని రాజు ఆవిష్కరించారు. సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షులు వెంకటరాజు, డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ, కడలి సత్యనారాయణ తదితరలుఉ పాల్గొన్నారు. **కడియం** ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ 116వ వర్ధంతిని ఆదివారం బొమ్మూరు కొత్తపేటలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మండెల శ్రీరామూర్తి, మరో అతిథి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు మాట్లాడారు కార్యక్రమంలో చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి కళాశాల సమితి అడపా సుబ్రహ్మణ్యం, ఫిలాంత్రోపిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా యోనా తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో డొక్కా సీతమ్మ చిత్రపటం వద్ద పలువురి నివాళి

మండపేటలో డొక్కా సీతమ్మ విగ్రహం వద్ద ట్రస్ట్ సభ్యుల నివాళి

1 నుంచి 5 వరకూ పింఛన్ల పంపిణీ: కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును దష్టిలో ఉంచుకొని మే, జూన్ నెలల్లో వివిధ రకాల సామాజిక పింఛనుల పంపిణీ చేసేందుకు పాటించవలసిన నిబంధనలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి ముఖ్య కార్యదర్శి జారీ చేశారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తాజా నిబంధనల ప్రకారం పించను పంపిణీ మే 1 వ తేదీన ఉదయం నుండి 5 వ తేదీ వరకూ జిల్లా వ్యాప్తంగా చేపడతారనీ ఆయన తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం సెక్రటేరియట్ కార్యాలయం వద్ద ఎటువంటి పింఛను పంపిణీ కార్యక్రమం ఉండదన్నారు. పింఛను పంపిణీ ప్రధానంగా రెండు పద్ధతులలో జరుగుతుందన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతి లో మొదటి విధానంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమచేయటం, రెండవ విధానంలో వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, మంచానికే పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛనులు పొందే వారికి ఇంటి వద్దనే నేరుగా సెక్రటేరియట్ సిబ్బంది ద్వారా గత నెలలో వలె పించను పంపిణీ జరుగుతుందన్నారు. మొదటి పద్ధతిలో సాధారణ పింఛనుదారులకు వారి యొక్క ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ ఖాతాకు మే 1వ తేదీ ఉదయం 8:30 నుంచి 10.30 గంటల లోపు వారి యొక్క వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో నేరుగా పింఛను సొమ్ము జమ అవుతందన్నారు

. నేరుగా వ్యక్తిగత ఖాతాలో పింఛను సొమ్ములు జమ చేయబడిన లబ్ధిదారుల వివరాలు, ఏ బ్యాంకు ఖాతాకు జమ కాబడుతున్నవి అనే వివరాలు బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ రూపంలో పంపుతారన్నారు. ఈ జాబితా గ్రామ/వార్డు సచివాలయం లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఒక వేళ బ్యాంకు అకౌంటుకు ఆధార్ అనుసంధానం కాని లబ్దిదారులు ఎవరైనా ఉన్నట్లయితే, అటువంటి వారికి కూడా ఇంటివద్దనే సచివాలయ సిబ్బంది పించను చెల్లింపు చేస్తారన్నారు. ఇంటి వద్దనే నేరుగా పింఛను సొమ్ము పంపిణీ చేయవలసిన పింఛనుదారుల వివరాలు గ్రామ/వార్డు సెక్రటేరియట్ సిబ్బంది మొబైల్ యాప్ లో అందుబాటులో ఉంటాయన్నారు. వీరికి సంబంధించిన సొమ్ము సెక్రటేరియట్ బ్యాంకు ఖాతాలో ఏప్రిల్ 30 వ తేదీన జమ అవుతుందన్నారు. ఈ నగదును పంచాయతీ సెక్రెటరీ డ్రాచేసి, సెక్రటేరియట్ సిబ్బంది ద్వారా లబ్ధిదారుని ఇంటివద్ద బయోమెట్రిక్ పద్ధతిలో ఎప్పటిలాగే చెల్లింపు చేస్తారన్నారు.

ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో సాంకేతిక కారణాల వలన బ్యాంకు ఖాతాలో పింఛను సొమ్ము జమ కాని పక్షంలో. అటువంటి వారి జాబితాను మే 1 వ తేదీన తయారు చేసి, మే 2 తేదీన లేదా మే 3వ తేదీన వారికి కూడా నగదు రూపంలో నేరుగా ఇంటివద్దనే చెల్లింపులు జరుగుతాయన్నారు. పింఛను లబ్దిదారులు ఈ మార్పును గమనించ వలసిందిగా తెలియచేస్తున్నామన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో బ్యాంకు ఖాతాలో జమ అయిన సొమ్మును పింఛను దారులు వారి వీలుని బట్టి నేరుగా విత్ డ్రా చేసుకోవటం లేదా ఎటిఎం లో డ్రా చేసుకోవటం లేదా గ్రామంలోని బి.సి పాయింట్ ద్వారా విత్ డ్రా చేసుకోవచ్చన్నారు. జిల్లా లో మే 1 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మొత్తం 2,44,772 పించనుదారులకు రూ.71.22 కోట్లు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు.

తాళ్లపూడిలో మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-తాళ్లపూడి

తాళ్లపూడి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ్ ఆదివారం సందర్శించారు. జనరల్ పోలింగ్ కేంద్రాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటులో భాగంగా మండలంలో గల 22వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా తాళ్లపూడిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం పట్ల సబ్ కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రకటించక ముందే గ్రామ గ్రామాన మాక్ పోలింగ్ నిర్వహించి ఇవిఎంల పట్ల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారని అన్నారు. సబ్ కలెక్టర్ వెంట సెక్టార్ ఆఫీసర్ నెహ్రూ పోలింగ్ స్టేషన్ సూపర్వైజర్ అమ్మిరాజు డిటి భారతి సీనియర్ అసిస్టెంట్ సీతారామరాజు, మోడల్ పోలింగ్ స్టేషన్ బిఎల్ఒ అంజిబాబు, సిబ్బంది ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఎమ్ఆర్‌పిఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, అమలాపురం టిడిపి పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాథూర్‌కు మద్దతుగా ఆదివారం ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్యానందరావు మరియు గంటి హరీష్‌కు ఓటు వేయాలని మెర్లపాలెం, వాడపల్లి, లొల్ల, ఆత్రేయపురం గ్రామాల్లో ఎస్‌సి ప్రాంతాల్లో ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్ఆర్‌పిఎస్ అధ్యక్షులు యార్లగడ్డ సత్తిబాబు, ఉపాధ్యక్షులు కొమ్మర వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వలస ఓటర్లకు గాలం

(మొదటి పేజీ తరువాయి)

ఓటేస్తే గెలుపోటములు తారుమారయ్యే అవకాశం ఉంది.

గెలుపులో ప్రతీ ఓటు కీలకమే

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకం కావడంతో ఆయా అభ్యర్థులు కచ్చితంగా మనకే ఓటు వేస్తారనుకునే ఓటర్లు ఎంతదూరంలో ఉన్నా రప్పించడానికి వెనుకాడటం లేదు. పోలింగ్ శాతం పెరిగితే అనుకూలమైన ఫలితాలు వస్తాయని భావిస్తున్న గ్రామాల్లో ఒక్కరినీ వదలకుండా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పోలింగ్ సమయం పెంచడంతో దూరప్రాంతాల నుంచి వచ్చేవారికి వెసులుబాటు కలిగింది. పొరుగు రాష్ట్రాల్లో ఉన్నవారు సొంత వాహనాలు ఉన్నట్లయితే పోలింగ్ రోజు తెల్లవారుజామున బయలుదేరినా వచ్చి ఓటు వేసుకునే వెసులుబాటు కలిగింది. అత్యవసర పనులు ఉన్న వారిని సైతం రప్పించడానికి పెరిగిన పోలింగ్ సమయం కలిసొచ్చింది. అభ్యర్థులు అన్ని మార్గాలను ఉపయోగించుకునే దిశగా పావులు కదుపుతున్నారు. చిన్నప్పుడు కలిసి చదువుకున్నవారు, చిన్ననాటి స్నేహితులను తమకు ఓటు వేయాలని ద్వితీయ శ్రేణి నాయుకులు కోరుతున్నారు. ఓటు ప్రభావంతో ఫలితాలు తారుమారు అయ్యాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు ప్రతీ ఒక్క ఓటుపై దృష్టి పెట్టారు.

ఎపి సెట్ పరీక్ష కేంద్రాల్లో విసి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

వారిలో 80.44 శాతం అనగా 724 మంది హాజరై పరీక్ష రాసారని చెప్పారు. హాజరైన వారిలో 376 మంది పురుషులు కాగా 348 మంది స్త్రీలు ఉన్నారని చెప్పారు.

సీ విజిల్ నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎన్ కోర్, సివిజిల్ విభాగాలను కమల్ కాంత్ సరోఛ్ సందర్శించి, రిజిస్టర్లు నిర్వహణా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఛ్ ఇప్పటి వరకు సువిధా విభాగం ద్వారా ఇచ్చిన వివిధ అనుమతులు, తిరస్కరించిన వాటి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సి విజిల్ విభాగం, ఎమ్ సి సి విభాగాలను పరిశీలించారు. సి విజిల్ కు వస్తున్న ఫిర్యాదులను సగటున 32 నిముషాల 59 సెకండ్ల లో పరిష్కారం చేస్తున్నట్లు అధికారులు తెలియ చేశారు. సువిధా ద్వారా పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాల పరిధిలో 968 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 820 అనుమతించగా, 116 తిరస్కరించినట్లు, 32 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. తిరస్కరణ కు సంబంధించి కారణాలు తెలియజేశామన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతులు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నట్లు నోడల్ అధికారి ఏ. ముఖలింగం వివరించారు. అనుమతులను 24 గంటల్లోగా జారీ చేసి, వాటి వివరాల వ్యయ విభాగం, ఎన్ఫోర్స్ మెంట్ విభాగాల వారికీ తెలియ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సి విజిల్ కు మొత్తం 608 కాల్స్ రాగా 475 పరిష్కారము చేశామని, 133 కాల్స్ సాధారణ సమాచారం కోసం చేసినట్లు నోడల్ అధికారులు రుడా విసి బి.బాలస్వామి, మార్కెటింగ్ ఏ డీ ఎమ్. సునీల్ వినయ్ లు తెలిపారు. ఎంసిసి సంబంధించి ఉల్లంఘన కింద వాహనాల దుర్వినియోగం, లౌడ్ స్పీకర్లు, అనధికార సమావేశాలు, తదితర అంశాలపై 23 నోటీసులు జారీ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, డ్వామా పిడి ఎ.ముఖ లింగం, రుడా విసి బి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి తేజ్ భరత్

హోమ్ ఓటింగ్‌లో జాగ్రత్తగా వ్యవహరించాలి

రూరల్ ఆర్ఒ, జెసి తేజ్ భరత్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ నియోజక వర్గం హోమ్ ఓటింగ్ టీమ్స్ మరియు ఎన్నికల సిబ్బందితో రాజమహేంద్రవరం రూరల్ ఆర్ఒ, జెసి తేజ్ భరత్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హోమ్ వోటింగ్ టీమ్స్ ఖచ్చితంగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని పాటించాలని కోరారు. ఆమేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన సూచనలు అందించామన్నారు. పార్లమెంట్ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల తాలూకు పోస్టల్ బ్యాలెట్ కవర్ ను చూపిస్తూ వాటి పై వున్న సందేహాల పై స్పష్టమైన వివరణ ఇచ్చారు. హోమ్ ఓటింగు కోసం అంగీకారం తెలియ చేసిన వారికి ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని అన్నారు. రూరల్ పరిధిలో 85 ప్లస్ ఓటర్లు 1346 మంది ఉండగా 51 మంది ఫారం 12 డి ఇచ్చారని, పిడబ్ల్యూడి ఓటర్లు 2439 మందికి గానూ 56 మంది ఫారం డి ఇచ్చినట్లు తెలిపారు. వారికి మే 2న, ఆరోజున అందుబాటులో లేని ఎడల మే 8న అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం నియోజక వర్గ పరిధిలో 30 మంది ఎన్నికల సిబ్బంది తో కూడిన ఐదు బందాలు నియమించినట్లు తెలిపారు. సమావేశంలో, సహాయ రిటర్నింగ్ అధికారులు డిప్యూటీ కలెక్టర్ ఐ. సాయిబాబా, రూరల్ తహాశీల్దార్ వైకెవి.అప్పారావు, కడియం తహాశీల్దార్ బి.రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

కారు టైరు పేలి ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పిఠాపురం రోడ్డు పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో కారు టైరు పేలి బైక్ మోటార్ సైకిల్‌ను అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న సామర్లకోట కొట్టమ్మ చెరువు ప్రాంతానికి చెందిన కె.జగదీష్ కాలుకి తీవ్ర గాయం అయ్యింది. దీంతో చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని పాశర్లపూడిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక తాటాకు ఇల్లు దగ్ధం అయ్యింది. దీంతో రెండు కుటుంబాలు రోడ్డున పడ్డారు. గ్రామానికి చెందిన పొలమూరు వీరరామారావు, సుబ్బారాయుడు కుటుంబాలు తాటాకు ఇల్లులో నివాసం ఉంటున్నాయి. పొయ్యి నుంచి లేచిన నిప్పురవ్వలు రాజుకుని ఒక్కసారిగా ఇంటిలో మంటలు వ్యాపించాయి. స్థానికులు రాజోలు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా వచ్చి మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే ఇల్లు దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో రూ.30 వేల నగదుతోపాటు, బంగారు వస్తువులు మంటల్లో కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

పురుగు మందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పురుగుమందు తాగి కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జి.వేమవరం గ్రామానికి చెందిన శ్రీపాదం రాజేష్ (19) ఎలక్ట్రీషియన్ పనిచేసుకునేవాడు. పలుమార్లు ఇంటికి ఆలస్యంగా వస్తుండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో ఈనెల 19న వ్యవసాయంలో ఉపయోగించే గడ్డి మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువకుడిని కాకినాడ తరలించారు. 9 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఆదివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కోరంగి ఎస్ఐ. రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచారంలో ఓట్లను అభ్యర్థిస్తున్న యనమల దివ్య

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - కోటనందూరు

టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య మండలంలోని తాటాకుల పాలెం, నర్సిపూడి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపగడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందన్నారు. కోన ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తామని, ఒక్క ఛాన్స్ నాకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర పావని, వెలగా గోపాలకృష్ణ, యనమల గంగబాబు, చోడిశెట్టి గణేష్, అంగులూరి సుధాకర్ పాల్గొన్నారు.

పిఠాపురంలో..

మండలంలోని పి రాయవరం గ్రామంలో జనసేన అధినేత పవన్ గెలుపు కోసం మాజీ ఎంఎల్ఎ ఎంవిఎస్-ఎస్.వర్మ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సకుమళ్ళ గంగాధర్ రావు, సురేష్, చిట్టిబాబు, సత్యనారాయణ, రాజా, బర్ల అప్పారావు, నాగు, శివ పాల్గొన్నారు.

సామర్లకోటలో

మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఆదివారం టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలపై కూటమి ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతపై ప్రజలకు వివరించారు. మరోసారి జగన్ మాటలు నమ్మి ఓటేస్తే మరో 50 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోతామన్నారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్, నాయకులు అడ్డాల వెంకన్నబాబు, వింటి బాబ్జి, వీరమ్రెడ్డి పెదబాబు పాల్గొన్నారు.

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరు

ప్రజాశక్తి - కోటనందూరు

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని వైసిపి నాయకుడు యనమల కృష్ణుడు అన్నారు. ఆదివారం తునిలో మంత్రి దాడిశెట్టి రాజాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రాజా, కృష్ణుడు తుని నియోజకవర్గం వైసిపి గెలుపుకు ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ నన్ను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు కోసమే టిడిపిని వీడి వైసిపిలో చేరానని తెలిపారు. గతంలో వైసిపిలో ఉన్న వారిని ఇబ్బంది పెట్టి ఉంటే సోదర భావంతో మన్నించాలని అన్నారు. వైసిపిలో తన శక్తి వంచన లేకుండా రాజా విజయానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణుడు అనుచరులు తుని, తొండంగి మండలాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొయ్య మురళి, పోలనాటి శేషగిరి, మాకినేడు బాబు, రంగబాబు, వెలగా వెంకటకృష్ణాజీ, లాలం బాబ్జి, పోతల లక్ష్మణ్ పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న యనమల కృష్ణుడు

కోడి గుడ్డుతో పోషకాలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కోడిగుడ్డులో అనేక పోషకాలు ఉన్నందున వాటిని సూపర్ గుడ్డుగా ప్రతి ఒక్కరు రోజు తీసుకోవాలని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు సూచించారు. లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు గుడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో 13 ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా విటమిన్ ఎ, ఇ, బి- 5, బి 12, ఐరన్, అయోడిన్, ఫాస్పరస్ వంటివి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి అవినాష్‌రెడ్డి, రవికుమార్, అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

డోర్ డెలివరీ చేసిన పార్టీని తరిమి కొట్టండి

ప్రజాశక్తి - తాళ్లరేవు

దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపిని రాబోయే ఎన్నికల్లో తరిమికొట్టాలని టిడిపి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి మండలంలోని కోరంగి పంచాయతీ పాతకోరంగిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఎం ఎల్‌సి అనంతబాబు దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎంఎల్‌సి పదవిని రద్దు చేయాలని డిమాండ్ చేసినా వైసిపి ప్రభుత్వం స్పందించలేదన్నారు. శిరోమండనం కేసులో కోర్టు దోషిగా నిర్ధారణ చేసి శిక్ష విధించిన వైసిపి మండపేట అభ్యర్థిగా తోట త్రిమూర్తులు అభ్యర్థిత్వాన్ని రద్దు చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వం మొదటి నుంచి దళితుల పట్ల ద్వేష భావంతో ఉందన్నారు. మాస్క్ అడిగినందుకు ఒక దళిత వైద్యుడు సుధాకర్‌ని చిత్రహింసలకు గురిచేసి అతని మరణానికి కారణమైన సంఘటన గుర్తు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా దళితులంతా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ మాధూర్

వైసిపి నేతలపై పవన్ విమర్శలు సరికాదు

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి నేతలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా విమర్శలు చేయడం తగదని వైసిపి మహిళ నేతలు మాకినీడి శేషుకుమారి, పోలసపల్లి సరోజ, అంగులూరి శివకుమారి అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ పార్టీ నేతలపై పవన్ చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. పిఠాపురంలో పోటీ చేస్తున్న పవన్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే అక్కడ తమ పార్టీ అభ్యర్థి వంగా గీత పేరుతో మరో నామినేషన్ వేయించారని విమర్శించారు. ఎన్ని కుయుక్తులు చేసినా అక్కడ వంగా గీత గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. పిఠాపురంలో కడప గూండాలు వచ్చేస్తున్నారని అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. రూ.30 కోట్లను కౌలు రైతుకు పరిహారం అందించానని పవన్ చెబుతున్నారని, ఇందులో వాస్తవాలను వెల్లడించేందుకు బ్యాంకు ఖాతా వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి మహిళా నేతలు

డాక్టరేట్ అవార్డు గ్రహీతకు అభినందన

అవార్డును అందుకుంటున్న చిన ధనరాజు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలోని జి.మూలపొలం గ్రామ పంచాయితీ యర్రగురువు గ్రామానికి చెందిన రేవు చినధనరాజు డాక్టరేట్ అందుకున్న సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేవు అప్పారావు కుమారుడైన చినధనరాజు ఇటీవల హైదరాబాద్‌లో సామాజిక సేవలు - యూత్ డెవలప్‌మెంట్ రంగంలో సేవలందించినందుకు గౌరవ డాక్టరేట్ అవార్డుతోపాటు ప్రశంశా పత్రాన్ని ఆసియా ఇంటర్ నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందచేసింది. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అభినందనలు తెలిపారు. ఆయనతోపాటు, స్థానిక పెద్దలు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

గణితం - భవిష్యత్‌కు దిక్సూచి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతి విద్యార్థి భవిష్యత్‌కు గణితం దిక్సూచిగా ఉంటుందని గణిత అవధాని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ అన్నారు. స్థానిక జగన్నాధపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ, వివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గణితంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి గణితం భవిష్యత్ దిక్సూచి అని అన్నారు. గణితం మీద దృష్టి పెట్టాలన్నారు. సరదా సరదాగా గణితంలో అనేక పజిల్స్, టిప్స్ నేర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులు వివిఎస్ రమణమూర్తి సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. గణిత అవాధాని పి.రవిశంకర్ మాట్లాడుతూ పిల్లలకు సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు సహకరిస్తాయన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 252/22
O.S. No. 401/18

Between:
Uppati Sumalini, D/o. Baburao, age: 38 years, Hindu, Teacher, M.P.P. School, Ananthapalli Village, Nallajarla Mandal, W.G.Dt., Tadepalligudem PCJC.
...Petitioner/ Defendant
AND
Nallamilli Venkata Krishna Reddy, S/o. Satyanarayana Reddy, aged 45 years, Hindu, R/o. D.No. 24-19-11, Ramachandrapuram Town and Mandal, E.G.Dt., Ramachandrapuram.
...Respondent/ Plaintiff

పై నెంబరు దావాలో పిటీషనర్/ ప్రతివాది I.A. No. 252/22, U/Ord. 9 Rule 13 పై కోర్టులో దాఖలు చేయగా అందుపై శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు మీకు నోటీసులు ఆర్డరు వేయగా మీరు సదరు నోటీసులను అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు నోటీసులు మీకు అమలు జరుగు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా అమలు జరుగుటకు ది. 08-5-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని **ది. 08-5-2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.మురళీమోహన్ వెంకటరమణ
రామచంద్రపురం అడ్వకేట్, రామచంద్రపురం
ది.27-04-2024 సెల్: 9848902847

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 251/22
O.S. No. 401/18

Between:
Uppati Sumalini, D/o. Baburao, age: 38 years, Hindu, Teacher, M.P.P. School, Ananthapalli Village, Nallajarla Mandal, W.G.Dt., Tadepalligudem PCJC.
...Petitioner/ Defendant
AND
Nallamilli Venkata Krishna Reddy, S/o. Satyanarayana Reddy, aged 45 years, Hindu, R/o. D.No. 24-19-11, Ramachandrapuram Town and Mandal, E.G.Dt., Ramachandrapuram.
...Respondent/ Plaintiff

పై నెంబరు దావాలో పిటీషనర్/ ప్రతివాది I.A. No. 251/22, U/Sec. 5 Limitation Act. పై కోర్టులో దాఖలు చేయగా అందుపై శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు మీకు నోటీసులు ఆర్డరు వేయగా మీరు సదరు నోటీసులను అందుకోకుండా కాలయాపన చేయుచున్నందున సదరు నోటీసులు మీకు అమలు జరుగు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా అమలు జరుగుటకు ది. 08-5-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని **ది. 08-5-2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.మురళీమోహన్ వెంకటరమణ
రామచంద్రపురం అడ్వకేట్, రామచంద్రపురం
ది.27-04-2024 సెల్: 9848902847

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి -దేవరపల్లి

నవరత్నాల పేరిట అధికారంలోకి వచ్చిన వైసిపి గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమని గోపాలపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చోడ దాసి మార్టిన్ లూథర్ విమర్శించారు. ఆదివారం దేవరపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 50 గ్రామ పంచాయతీల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. గ్రామాల్లో ప్రతి చోటా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా స్పందిస్తున్నారు అన్నారు. ఏదైతే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలియజేసిన 9 అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వ పాలనలో కనీసం రాష్ట్రానికి రాజధాని లేకుండా ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపానం చేస్తానన్న వైసిపి ప్రభుత్వం సంపూర్ణ మద్యపానం చేయకపోగా కొత్త కొత్త రకాల మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల వారికి తీరని అన్యాయం చేశారన్నారు. అందుకు సంబంధించిన 27 పథకాలు వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను సైతం వైసిపి మోసం చేసింది అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో కూడా రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి కేంద్రంలో బిజెపి వద్ద మోకరిల్లిందని విమర్శించారు. ప్రత్యేక హోదా మరియు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అలాగే రాష్ట్ర అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పార్టీ నాయకులు జేష్ట సతీష్ బాబు, వెలగా రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మార్టిన్ లూథర్, పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విస్తృత ప్రచారం

పల్లంకూరులో ప్రచారంచేస్తున్న పాలెపు ధర్మారావు

జిల్లాలో పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆదివారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారంచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందాలని ఓటర్లను కోరారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాట్రేనికోన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలెపు ధర్మారావు ప్రసారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దొంతుకూర్రు, పల్లంకూర్రు గ్రామాలలో ముమ్మిడివరం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేపు ధర్మారావు ప్రచారం నిర్వహించారు.సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఈ రాష్ట్ర అభివద్ధి కొరకు ప్రతి ఓటరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా మద్యపాన నిషేధం అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి మద్యపానం నిషేధం చేసిన తర్వాత మాత్రమే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతానని చెప్పి మద్యపాన నిషేధం కాదు కదా మద్యం రేట్లు పెంచి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ధర్మారావు వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించారు. విద్యార్థుల అందరికీ విద్యా కానుక అని చెప్పి విద్యార్థులకు స్కాలర్షిప్ లేకుండా మోసం చేసి మరలా ఒక ఛాన్స్ ఇవ్వండి అని ప్రజలను ఎలా అడుగుతారని విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసి పేద ప్రజలను మోసం చేశారని ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే ఓటుతోనే బుద్ధి చెబుతారని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో షర్మిలా రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి దేశాభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకరించాలని ధర్మారావు కోరారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితాబత్తుల పండు బాబు, ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివి వెంకన్న బాబు, మల్లాడి గోపి చెల్లూరి బాలకష్ణ, పాలేపు ధర్మరాజు, పాలెపు సత్తిరాజు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కడియం**కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ధవలేశ్వరం బ్యారేజ్ వద్దనున్న చాపల మార్కెట్ వద్ద ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులను, వ్యాపారులను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కర పత్రాలు పంచారు. అనంతరం కడియం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. స్థానిక దళితవాడల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగించి పేదలకు అందజేస్తామన్నారు. అలాగే మండలంలోని జేగురుపాడు పంచాయతీశివారు చైతన్య నగర్ కాలనీలో ఇంటింటా వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజుకు, రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి అయిన తనకు రెండు ఓట్లను హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉలిసెట్టి సత్తిబాబు, బండారు వెంకన్న, వీరభద్రరావు, మండా రాజు, వెంకట రమణ, శ్రీనివాస్ రావ్ మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద ప్రచారం చేస్తున్న బాలేపల్లి మురళీధర్

నగదు పట్టుకున్న ఎఎస్ఐ ప్రసాదరావు టీమ్

చెక్ పోస్ట్ వద్ద నగదు సీజ్

ప్రజాశక్తి - పెరవలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఆదివారం చేపట్టిన తనిఖీల్లో ఒక వాహనం లో రూ.5.20 లక్షలను గుర్తించారు. ఆ నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆ నగదును సీజ్ చేసినట్లు ఎఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఈ తనిఖీల్లో టిఎ.శ్రీనివాస్, విఆర్ఒ సొంగ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జేగురుపాడులో ఇంటింటా గోరంట్ల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కడియం

కూటమి బలపరిచిన రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆయన కుమార్తె కంఠంనేని శిరీష, పార్టీ నాయకులు గారపాటి అమర్నాథ్, జనసేన, బిజెపి జనసేన శ్రేణులతో కలిపి జేగురుపాడులో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలన లో ఏ అభివద్ధి చేయలేదన్నారు. ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. రోడ్లు వేయడం మాట ఎలా ఉన్నా కనీసం మరమ్మతులు చేయలేదన్నారు. రైతంగాని ఆదుకోవడం, పంట నష్ట పరిహారం ఇవ్వడం నోచుకోని స్థితి లో వైసిపి ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, జనసేన నాయకులు నాగిరెడ్డి రామకష్ణ, కర్రీ చిన్నబాబు, వనమాలి బాలాజీ వల్లూరి మోహన్రావు, కొమ్మరవత్తుల సూర్య కుమార్, గెడ్డం శివ, చండూరి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ముందుగా జేగురుపాడు ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభించారు. అనంతరం పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గోరంట్ల పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.

తిరుగుడుమెట్టలో ముప్పిడి..

తాళ్లపూడి మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామంలో కూటమి బలపరిచిన అభ్యర్థి కొవ్వూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం బిజెపి, టిడిపి, జనసేన పారీల శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ ఆంధ్రప్రదేశ్ అభివద్ధి సాధించి నిరుద్యోగ సమస్య తీరాలంటే రానున్న ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టిడిపి యొక్క పథకాలను ఓటర్ లకు వివరిస్తూ ఆ రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ముప్పిడి వెంట మండల టిడిపి శాఖ అధ్యక్షులు నామన పరమేశ్వర రావు నాయకులు ఇల్లూరి బాబ్జి అన్నమరెడ్డి సత్తిబాబు అల్లూరి రాంబాబు పోతుల ప్రసాద్ ఏసులంక తాతారావు పి పవన్ కుమార్ ఎస్ వెంకటేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై..

చాగల్లు గ్రామంలో ఆదివారం ఇంటింటా టిడిపి - బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు సతీమణి ముప్పిడి సుజాత పాల్గొని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివద్ధి చెందాలంటే అనుభవం ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కేతసాహెబ్, నాదెళ్ల నాని, కరుటూరు సతీష్, కొటారు అశోక బాబా, జొన్నకూటి వెంకయ్యమ్మ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

కూటమి బలపరిచిన పి.గన్నవరం నియోజకవర్గం జనసేనపార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను, అమలాపురం టిడిపి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను ప్రజలు తప్పక గెలిపించాల్సిన అవసరం ఉందని జనసేన నాయకులు అన్నారు. పాశర్లపూడి లంకలో సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశ రావు ఇంటి వద్ద ఆదివారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పి.వివేక్ బాబు మాట్లాడుతూ పి.గన్నవరం నియోజకవర్గం లో దీర్ఘ కాల సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలు పలు సమస్యలు దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. గత రెండు రోజులుగా పి. గన్నవరం నియోజకవర్గం లంకగ్రామాలలో లో పర్యటిస్తున్నామని, ప్రజల యొక్క సమస్యలను కూడా తెలుసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తెలగారెడ్డి బుల్లి నాగేశ్వర రావు, మంచాల శ్రీను, పినిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సలాది చిన్ని ఆయన అనుచరులు ఆదివారం టిడిపిలో చేరారు. వీరికి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకష్ణ, పాలూరి సత్యానందం, కంఠంశెట్టి శ్రీనివాసరావు మరియు కొత్తపేట మండల మరియు కొత్తపేట గ్రామ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

గ్రామాల్లో సత్యానందరావు ప్రచారం

కొత్తపేట మోడేకుర్రు, అవిడి, ఖండ్రిగలి గ్రామాల్లో కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు రావాలన్నా, మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా, రైతులు బాగుపడాలన్నా బాబు మళ్లీ రప్పిద్దాం అని అన్నారు.

గడప గడపకూ తోట కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తోట నరసింహం కుటుంబ సభ్యులు తోట శ్రీనిధి,తోట ప్రసూన ఆదివారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ తోట నరసింహంను ఎంఎల్ఎగా గెలిపించాలని కోరారు.

వైసిపి అభ్యర్థి జగ్గిరెడ్డి ..

ఆత్రేయపురం నియోజవర్గ వైసిపి అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ఆదివారం మండలంలోని ర్యాలీ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయి బాబా ఇంటి వద్ద నుండి మొదలుపెట్టిన ఎన్నికల ప్రచారం బుల్లి రేవు ఎస్‌సి పేట వరకు కొనసాగింది. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి వివరిస్తూ ఓటు తమ పార్టీకి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

కేశవరంలో వేగుళ్ల ఎన్నికల ప్రచారం..

ప్రజాశక్తి-మండపేట

ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మండలం లోని కేశవరం లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోటార్ సైకిళ్ళ తో యువత, చిన్నా,పెద్దా అందరూ ఎమ్మెల్యే వేగుళ్ళ వెంట భారీగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యరగతపు బాబ్జి,గ్రామ పార్టీ అధ్యక్షులు కర్రి తాతారావు, గ్రామ జన సేన పార్టీ అధ్యక్షులు ఉండమట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

వేగుళ్లకు మద్దతుగా

మండపేట మున్సిపాలిటీలోని 20వ వార్డులో కూటమి బలపరిచిన మండపేట నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు గెలిపించాలని కోరుతూ వేగుళ్ళ అల్లుడు సాయి కుమార్, రామన్న చౌదరి, తనయుడు అజయ్ లతో కలసి ప్రకాష్ తదితరులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ మండపేట అభివద్ధి కోసం పేదల పక్షపాతి వేగుళ్ళను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

జనసేన అభ్యర్థులు..

పెరవలి సీతారామపురం, వెంకట్రాయపురం, అజ్జరం కాపవరం గ్రామాల్లో కూటిమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు నియోజకవర్గం తదితరులు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

హోరెత్తుతున్న సెల్ ఫోన్ ప్రచారాలు

-విసిగిపోతున్న ప్రజలు
-ఎన్నికల అధికారులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గతంలో ఎన్నికల్లో నిలబడిన పార్టీ అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు నేరుగా కలవడం లేదా మైకులు ద్వారా ప్రచారం చేసేవారు. ఈ ప్రచారం కొత్త పుంతలు తొక్కినట్లు ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్లు అందుబాటులోకి రావడంతో వీటినే అభ్యర్థులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. సమయం సందర్భం లేకుండా, రాత్రి అపరాత్రి అన్నా తేడా లేకుండా ఫోన్లు రింగ్ అవుతున్నాయి. ఫోన్ రింగ్ కాగానే ఎవరూ ఏ పనుల్లో ఉన్నా ఫోన్‌ను లిఫ్ట్ చేయడం జరుగుతోంది. తీరా అవతల నుంచి వినిపించే వ్యాఖ్యలు తమ అభ్యర్థికి ఓట్లు వేయాలి అంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. సమయపాలన లేకుండా ఫోన్లు రింగ్ అవడంతో ప్రజలు ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నప్పుడు, విరామ సమయంలో, రాత్రి సమయం అని తేడా లేకుండా ప్రధాన పార్టీలకు చెందిన సోషల్ మీడియా సంస్థలు అదేపనిగా ప్రచారాన్ని సాగిస్తున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో అయితే సెల్‌ఫోన్‌కు రింగ్ రాగానే లిఫ్ట్ చేయడం వెంటనే 'నిజాయితీని గెలిపించుకుందాం' 'ఉమ్మడి అభ్యర్థికి ఓటేద్దాం.. గ్లాస్ గుర్తుకే ఓటేద్దాం' అంటూ జనసేన పార్టీ సోషల్ మీడియా, 'నా తల్లి, మా అక్క గీతమ్మకు ఓటెయ్యాలి..లోకల్ కావాలో యాక్టర్ కావాలో మీరే నిర్ణయించుకోండి.. జ్వరం వస్తే హైదరాబాద్ వెళ్లే వ్యక్తి కావాలా' అంటూ ఫ్యాను గుర్తుకు ఓటేసి మద్దతు ఇవ్వండి అని వైసిపి సోషల్ మీడియా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అత్యవసర పనుల కోసం వెళ్తున్న వాహన దారులు ఫోన్ రింగై తీస్తే ఇవే మాటలు రావడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మధ్యాహ్న సమయం రాత్రి సమయం అని తేడా లేకుండా జనసేన, వైసిపి నుంచే ఇలాంటి ఫోన్లు వస్తున్నాయని తెలుపుతున్నారు. ప్రచార సమయానికి ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సమయం ఉంది. కానీ సెల్ ఫోన్ ప్రచారానికి మాత్రం సమయం ఉండదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బహిరంగ సభలకు, ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా కావాలి కానీ సెల్ ఫోన్ ప్రచారాలకు మాత్రం అనుమతులు అక్కర్లేదా అని ప్రశ్నిస్తున్నారు. రికార్డింగ్ వాయిస్‌లతో ఇష్టం వచ్చిన సమయాలలో సెల్ ఫోన్‌లకు పంపిస్తున్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్‌పై ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

టిడిపి పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడిపి ప్రకటించిన సంక్షేమ పథకాలపై బూత్ కమిటీ సభ్యులు విస్తృతంగా ప్రచారం చేయాలని కూటమి బలపర్చిన టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో సామర్లకోట మండల టిడిపి బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించి సభ్యుల పని విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, తోటకూర శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, పెంకే వెంకటేష్ బాబు, గుమ్మల్ల రామకృష్ణ, ఆకునూరి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను అభినందిస్తున్న చినరాజప్ప

టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపికి చెందిన సీనియర్ కౌన్సిలర్ పితాని కృష్ణ ఆదివారం టిడిపిలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయనకు కూటమి బలపర్చిన టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణ రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రస్తుతం వైసిపి తరపున కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ అభివృద్ధి కోసం కలసి వచ్చే వారిని పార్టీలోకి చేర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అదబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే బాబు, యార్లగడ్డ చిన్ని, కౌన్సిలర్‌లు బులుసు వాసు, పిల్లాడి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నాడ సతీమణి పర్యటన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయతీలో వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సతీమణి పొన్నాడ నీరజ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఇంటింటికి వెళ్లి వైసిపిని గెలిపించాలని కోరారు. ఆమె వెంట పలువురు మహిళలు, గ్రామస్తులు ఉన్నారు.

పెద్దాపురంలో..

పట్టణ పరిధిలోని 3, 4 వార్డుల్లోనూ, మండల పరిధిలోని ఉలిమేశ్వరం గ్రామంలో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి పాల్గొన్నారు.

కోరంగిలో దాట్ల ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఓటర్లతో మాట్లాడుతున్న దాట్ల సుబ్బరాజు

మండలంలోని కోరంగి పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో కూటమి బలపర్చిన టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం సీతారాంపురం కాళికాదేవి గుడి వద్ద నుంచి ఇంటింటి ప్రచారం ప్రారంభించి మార్గదర్శి వీధి, సీతారాంపురం కాలనీ, దిబ్బలు, మరిడమ్మ అమ్మవారి కాలనీ, ముస్లింల వీధి, సీతారాంపురం మెయిన్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టిడిపి నాయకులు గుత్తుల సాయి, మాజీ ఎంపిపి, జడ్‌పిటిసిలు అనంతలక్ష్మి, రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను అందించారు. మాజీ ఎంపిటిసి వైదాడి శ్రీనివాస్, గ్రామ పెద్దలు చెక్క కృష్ణ, పెశింగి ఈశ్వరరావు, పంతాడి ధర్మారావు ఆధ్వర్యంలో చిన్న బొడ్డు, పెద్ద బొడ్డు వెంకటాయపాలెం గ్రామాల్లో పలువురు యువకులతో స్కూటర్ ర్యాలీ చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా..

మాజీ ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, లక్ష్మణరావు దంపతులు ప్రత్యేకంగా మూడు బజాజ్ కబ్ స్కూటర్లను ప్రచార రథాలుగా సిద్ధం చేశారు. ఆ స్కూటర్లపై మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కూటమి బలపర్చిన టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు , టేకుమూడి లక్ష్మణరావు ఎక్కి కోరంగి పంచాయతీలో కాళికాదేవి గుడి వద్ద నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. పొట్టి స్కూటర్లు ఆకర్షణీయంగా ఉండడంతో పలువురు ఆ స్కూటర్ల పైకెక్కి సెల్ఫీలు దిగడానికి కార్యకర్తలు, యువత పోటీలు పడ్డారు.

టిడిపిలో పలువురు చేరిక

మండలంలోని పటవల పంచాయతీకి చెందిన పలువురు టిడిపిలో చేరారు. వీరికి టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భజన సత్తిబాబు, బరుసు పార్థసారథి, దంగేటి అప్పన్న, కొత్తూరు కాశి పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది

18 సంవత్సరాల వయస్సు నిండిన యువత ఓటు హక్కు నమోదుతోపాటు ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఓటను సద్వినియోగం చేసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎంసిసి) కన్వీనర్ జి.ఉషారాణి సూచించారు. ఆదివారం మండలంలోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో యువత అందరూ ఓట్లు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా పోలింగ్ శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి ఎన్ సత్యనారాయణమూర్తి, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్‌ను వెనక్కు తీసుకుంటున్న సందీప్

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ ఉపసంహారణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా నామినేషన్ వేసిన పంతం సందీప్ నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఒ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ ఉపసంహరణ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేష్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న దొరబాబు కుటుంబ సభ్యులు

దొరబాబు కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని కాపవరం, గొంచాల గ్రామాల్లో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సార్వీక ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి స్థానికుడైన దొరబాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి అయ్యారక కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ అవాల రాజేశ్వరిలక్ష్మి, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో నాగబాబు సతీమణి పద్మ

జగ్గయ్య చెరువులో నాగబాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గ చెరువు ప్రాంతంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మ, జబర్దస్త్ ఫ్రేమ్ హైపర్ అది ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాబోయే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంఎల్ఎగా పవన్ కళ్యాణ్, ఎంపీగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల మనిషి పవన్ అని ప్రజా సమస్యలే తన సమస్యలకు భావించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ ఎంఎల్ఎ అయితే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటరుకు ఉన్న రెండు ఓట్లను గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గంట స్వరూప, చల్లా లక్ష్మి, ఈశ్వరి, కె ప్రకాష్‌రావు, బంగారు బాబు, లాజర్‌బాబు, యాసిన్, రెడ్డెం భాస్కరరావు, ఎం.రంగబాబు, దుర్గ, గంగా భవాని, డాక్టర్ సునీత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మా సహనానికి హద్దులుంటాయి: కన్నబాబు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మా సహనానికి హద్దులుంటాయని గుర్తుంచుకుంటే మంచిదని మాజీ మంత్రి, వైసిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి కురసాల కన్నబాబు హెచ్చరించారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఇంద్రపాలెంలో నిర్వహించిన జనసేన సభలో పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. చంద్రబాబుకు దత్తపుత్రుడుగా రాజకీయాలు చేస్తున్న పవన్ కళ్యాణ్‌కు సంస్కారం లేదన్నారు. పవన్ మాదిరిగా అవమానకరమైన రీతిలో మాట్లాడటం ఒక ఎంఎల్ఏగా, రాజకీయ నాయకుడిగా మాట్లాడకూడదనే సహనంగా ఉంటున్నామని, మా సహనానికి కూడా ఓహద్దు ఉంటుందని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. చిరంజీవి అంటే తనకు వల్లమాలిన అభిమానమని, కానీ పవన్ కళ్యాణ్ మాటలు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కురసాల కన్నబాబు

చాలా బాధాకరంగా అసహ్యంగా ఉన్నాయని అన్నారు. 2008 చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు నా జీతం రూ.లక్ష అని నేను గౌరవప్రదమైన జర్నలిస్ట్ వృత్తిలో ఉన్నానని స్పష్టం చేశారు. 2018లో చంద్రబాబుని, బిజెపిని తిట్టిన విషయం గుర్తు చేశారు. నువ్వు చిరంజీవికి తమ్ముడు కాకుండా ఉంటే నువ్వు టీ టైంలో పని చేసుకునేవాడివని దుయ్యబట్టారు. నీకు నీ అన్న చిరంజీవి సినిమా బిక్ష పెడితే కనీసం మీ అన్న పేరు తలవని మూర్ఖుడివని అన్నారు. చిరంజీవి అండదండలతో నేను రాజకీయాలలోకి రావడం నిజమని, ఆయన్ని ఎప్పుడూ నేను గౌరవిస్తానని అన్నారు. చంద్రబాబుకు తొత్తుగ మారిన నీ రాజకీయ జీవితం, భవిష్యత్ అంధకారమేనని ఆయన జోస్యం చెప్పారు. వైసిపి విడుదల చేసిన మేనిఫెస్టోలో నిజాయితీ, నిబద్ధత ఉందని లారీ, టిప్పర్ డ్రైవర్లకు అండగా ఉంటామని తమ మేనిఫెస్టోలో పెట్టడం సంతోషకరమని అన్నారు. తాత్కాలిక ఉద్యోగులకు అండగా ఉండటం, యువత నైపుణ్య శిక్షణ, విద్య, వైద్యానికి పెద్ద పీట, రైతులకు అండగా మరిన్ని పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. మరోసారి రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు.

55 శాతం వెలగని వీధి దీపాలు

ప్రజాశక్తి - కాకినాడ

స్మార్ట్ సిటీ కాకినాడలో 55 శాతం వెలగని వీధి దీపాలు వెలగడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఓ ప్రకటనలో విమర్శించారు. ప్రధాన రహదారుల్లోని పూలే జగజ్జీవన్ రామ్, పొట్టిశ్రీరాములు వంటి విగ్రహాల వద్ద లైట్లు వెలగడం లేదన్నారు. ప్రతి వీధిలోను రెండు నుంచి నాలుగు వీధి దీపాలు వెలగడం లేదని, ఎన్నికల సమయంలో కూడా ఈ దుస్థితి ఉండటం దారుణమన్నారు. వెలగని వీధి దీపాలు ఎక్కడ ఉన్నా సంబంధిత సచివాలయ ఉద్యోగులను, ఏరియా ఎలక్ట్రికల్ ఇంజనీర్‌ను బాధ్యులు చేయాల్సిన కార్పోరేషన్ ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాన రహదారుల్లో రాత్రి 11 వరకూ దుకాణాల లైటింగ్ ఉండడం వలన వెలగని వీధి దీపాల దుస్థితి తెలియడం లేదన్నారు. అర్ధరాత్రి వేళ తెల్లవారుఘామున స్మార్ట్ సిటీ నుంచి ప్రయాణం చేసే వారికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. నగర వ్యాప్తంగా వెలగని వీధి దీపాల దుస్థితిని పరిష్కరించకుంటే కాగడాల ప్రదర్శనతో వెలగని వీధి దీపం స్థంభాలపై పౌర సంఘం రెడ్ నోటీస్ ఫ్లెక్స్ అంటిస్తామని ఆయన హెచ్చరించారు.

వేసవి శిబిరంలో సరదా సరదా గణితం

ప్రజాశక్తి - పెద్దాపురం

గణితంపై అవగాహన కల్పిస్తున్న చంద్రయ్య

స్థానిక రామారావు పేటలోని యార్క్ సైన్స్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సైన్స్ వేసవి శిబిరంలో 4వ రోజు ఆదివారం విద్యా ర్థులకు సరదా సరదా గణితంపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన అంకెల మామయ్య చంద్రయ్య విద్యార్థులకు ఫన్ మ్యాథ్స్, స్పీడ్ మ్యాథ్స్, లాజిక్ మ్యాథ్స్ వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు.

ఆధ్యాత్మిక రాజధానిగా పిఠాపురం : నాగబాబు

ప్రజాశక్తి - పిఠాపురం

ఆధ్యాత్మిక రాజధానిగా పిఠాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. మండలంలోని విరవాడ రోడ్డులో బ్రాహ్మణ అగ్రహారంలో ఆదివారం జరిగిన లక్ష్మీగణపతి హోమం పూజా కార్యక్రమాల్లో ఆయన సతీమణి పద్మతోపాటు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా

పురోహితుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న నాగబాబు

బ్రాహ్మణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వేదపండితులు, అర్చకులు, బ్రాహ్మణులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పవన్ ఎంఎల్ఏగా నెగ్గితే పిఠాపురంను ఆధ్యాత్మిక రాజధానిగా అభివృద్ధి చేస్తారని అన్నారు. నేడు బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు సులభతరంగా పరిష్కరించొచ్చని, కానీ వాటిని పాలకులు పెడచెవిన పెడుతున్నారన్నారు. దేవస్థానాలపై దాడులు జరుగుతున్నప్పుడు ఎవరు ముందుకు వచ్చి ఖండించిన దాఖలాలు లేవని, వైసిపి నాయకులు దేవాలయాలపై దాడులు ఘటన చాలా తేలికగా తీసుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో బ్రాహ్మణ సమాజం అభ్యున్నతి కోసం ముఖ్యంగా పిఠాపురంలో బ్రాహ్మణ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తామన్నారు. బ్రాహ్మణ సమాజం అభ్యున్నతి కోసం బ్రాహ్మణులంతా ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్, జబర్దస్త్ ఫ్రేమ్ రాకెట్ రాఘవ, తోలేటి శిరీష, స్థానిక బ్రహ్మణులు పోక్కులూరి రాజా, వై.సూర్యనారాయణ, ఫణి, భార్గవశర్మ, ఇంద్రగంటి సోమయాజులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటికీ ఓటర్ స్లిప్స్ పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

మే 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకటరావు తెలిపారు. ఆదివారం స్మార్ట్‌సిటీ కార్యాలయంలో బిఎల్ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పరిధిలోని 234 పోలింగ్‌బూత్‌ల పరిధిలో పంపిణీ చేసేందుకు ఇప్పటికే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను సిద్ధం చేశామన్నారు. వీటిని బిఎల్ఒలకు పంపిణీ చేశామన్నారు. సోమవారం నుంచి ప్రతీ ఇంటికి వెళ్ళి ఓటర్ స్లిప్‌లను పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఓటర్ పేరు, ఇతర వివరాలతో స్లిప్‌లను పంపిణీ చేస్తామని, ఓటు వేసేందుకు వెళ్ళే సమయంలో ఈ స్లిప్‌తోపాటు నిర్ణీత గుర్తింపు కా ం ్డ న ు తీసుకువెళ్ళవలసి ఉంటుందన్నారు. మే 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛన్ల పంపిణీతోపాటు ఇతర అంశాలపై కూడా బిఎల్ఒలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఆర్ఒ చల్లన్నదొర, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఒ

గురువులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని వాక తిప్ప జడ్‌పి పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 2003-2004 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలిసి చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. నాటి గురువులను ఆత్మీయ కలయికకు ఆహ్వానించి సత్కరించారు. ఆ బ్యాచ్‌కి గుర్తుగా రూ.70 వేలతో పాఠశాలకు అసెంబ్లీ ప్రాంగణాన్ని నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు.

యాత్రికులతో కిటకిటలాడుతున్న దేవాలయం

నూకాలమ్మ జాతరకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో 45 రోజులపాటు జరిగే నూకాలమ్మ జాతరకు ఆదివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలు, రహదారులు జనంతో నిండిపోయాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ, ధర్మకర్తల మండలి ఛైర్మన్ గవరసాన వీరాస్వామి ఆధ్వర్యంలో యాత్రికులు వేగవంతంగా అమ్మవారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. యాత్రికులకు ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు సేవలందించారు.

యాత్రికులకు మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ

నూకాలమ్మ జాతరకు వచ్చిన యాత్రికుల పిల్లలకు గీతా శివ భక్త యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పాలు పంపిణీ చేశారు. అలాగే చలమలశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాత్రికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంటా రామస్వామి, ఊటా నాగబాబు, ఎలిశెట్టి వెంకటేశ్వర్లు, రెడ్డి బాబులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

వ్యాయామంతో ఎముకల గట్టిదనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

శారీరక శ్రమ వలన ఎముకలు గట్టి పడతాయని ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్నతనం నుంచి ఎముకలు బలంగా ఉంటే చివరి దశ వరకు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. 20 ఏళ్ల వరకూ ఎముకల సాంద్రత పెరిగి 35 ఏళ్ల తర్వాత తగ్గుముఖం పడతాయని అన్నారు. ఎముకలు బలహీన పడితే చిన్నపాటి ప్రమాదాలకే విరుగుతాయని అన్నారు. పోషకాహార లోపం, దీర్ఘకాలిక మందుల వినియోగం ఎముకలపై ప్రభావం చూపుతాయని అన్నారు. తగినంత ఖనిజాలు, ప్రోటీన్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. శారీరక వ్యాయామం చేయాలన్నారు. ఎముకల సాంద్రత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి నగదు బహుమతిని అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ అడబాల రత్నప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి తమ ట్రస్టు తరపున సత్కరించడం జరుగుతుందని అన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యలో ఉన్నతంగా రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి తొలి మెట్టు వంటిదని అన్నారు. విజ్ఞానానికి సంబంధించిన సమాచారం అంతా సెల్‌ఫోన్ ద్వారా లభిస్తున్నందున, దానిని సక్రమంగా వినియోగించుకోవాలని వెంకటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ కుమార్‌యాదవ్, డాక్టర్ కె.వెంకటరమణ, ఎస్ శ్రీనగేష్, రాజా, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక భువనేశ్వరి పీఠం ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి వీధిలో ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి చింతా గోపి శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ తమ పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ చలి వేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

రాజకీయ పక్షాలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్లను పొందటం కోసం కులం, మత పరమయిన భావాల పరంగా అభ్యర్థనలు చేయరాదన్నారు ఎన్నికల ప్రచారం కోసం మసీదులు, చర్చిలు, దేవాలయాలు లేక మరే ఆరాధనా ప్రదేశాలనూ వేదికగా ఉపయోగించ కూడదన్నారు. ఇప్పటికే ఉన్న విభేదాలను మరింత పెంచేట్లు, లేక పరస్పర ద్వేషాన్ని సజించేటట్లు, కులాలు, జాతుల మధ్య, మతపరమైన లేక భాషా పరమైన ఉద్రేకాలను కలిగించే ఏ రకమైన కార్యకలాపాలను రాజకీయ పార్టీగానీ, అభ్యర్థులు గానీ నిర్వహించ రాదన్నారు. ఇతర పార్టీల నాయకులు , కార్యకర్తల గురించి వ్యక్తిగత జీవితపు విమర్శలు చేయరాదన్నారు. ఓటర్లకు లంచం ఇవ్వటం, ఓటర్లను బెదిరించటం, అసలు ఓటర్లకు బదులుగా వేరే వ్యక్తు లను ఓటర్లుగా వ్యవహరింపచేయ టం, పోలింగు స్టేషన్లకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, పోలింగు పూర్తవటా నికి నిర్ణయించిన సమయానికి ముందు 48 గంటల కాలంలో పబ్లిక్ మీటింగులు నిర్వ హించటం, ఇళ్ల నుంచి పోలింగు స్టేషన్‌కు ఓటర్లను తీసుకురావటం, తీసుకొని వెళ్లడం వంటివి చేయరాదన్నారు. జెండా కర్రలు నిలబెట్టటానికి, బ్యానరు తగిలించటానికి, నోటీసులు అతికించటానికి, నినాదాలు రాయటానికి, తత్ సంబంధమైన ఇతర పనులకు ఏ వ్యక్తి భూమి, భవనం, ప్రహరీగోడ వగైరాలను సదరువ్యక్తి అనుమతి లేకుండా వినియోగించటానికి ఏ రాజకీయ పార్టీగానీ, అభ్యర్థిగానీ తన అనుచరులను వినియోగించరాదన్నారు. ఇతర పార్టీలు నిర్వహించే ఊరేగింపులు సమావేశాలను భగ్నం చేయకుండా లేక అడ్డంకులు సజించకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జాగ్రత్త వహించాల న్నా రు. ఒక రాజకీయ పార్టీ నిర్వహించే మీటింగులను మరోరాజకీయ పక్షానికి చెందిన కార్యకర్తలు, భగ్నం చేయడానికి ప్రయత్నించరాదు, మౌఖికంగాగానీ, రాతపూర్వకంగా గానీ ప్రశ్నలు వేయటం, తమపార్టీ కరపత్రాలను పంచటంగానీ చేయకూడదన్నారు. ఓ పార్టీ జారీచేసి అతికించిన పోస్టర్లను మరోపార్టీ కార్యకర్తలు తొలగించరాదన్నారు. పార్టీ లేక అభ్యర్థి స్థానిక పోలీసు అధికారులకు తగినంత సమయం ఉండేటట్లు ముందుగానే సభ నిర్వహించే ప్రదేశం, సమయాన్ని తెలియపర్చాలని, అందువల్ల పోలీసులు ట్రాఫిక్ ను అదుపు చేయటానికి, శాంతిభద్రత పరిరక్షణకు చర్యలు చేపట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.మంత్రులు తమ అధికారిక పర్యటనలు ఎన్నికల పవి కలిపి నిర్వహించకుండా జాగ్రత్తపడాలన్నారు. ఆపైన ఎన్నికల పనికి పాలనా యంత్రాంగాన్ని, సిబ్బందిని ఉపయోగించ రాదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజ నాలకోసం విమానాలు,

జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా

హెలికాప్టర్లు, ఇతర వాహనాలు లాంటి రవాణా సౌకర్యాలను, పాలనా యంత్రాంగాన్ని, సిబ్బందిని వినియోగించరాదన్నారు..ఎన్నికల సభలు నిర్వహించటానికి ఉపయోగించే మైదానాలు లాంటి పబ్లిక్ ప్రదేశాలను హెలికాప్టర్లు ఆగటానికి ఉపయోగిం చే హెలీప్యాడ్లను తమకోసమే. వినియోగించుకోరాదన్నారు. ఇతర పార్టీలు, అభ్యర్థులు అలాంటి ప్రదేశాలను, సౌకర్యాలను అధికారంలో ఉన్న పార్టీ ఏ షరతులపై వాటిని ఉపయోగించు కుంటుందో అవే షరతులపై ఇతర పార్టీలు, అభ్యర్థులు ఉపయోగించటానికి అనుమతించాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ లేదా అభ్యర్థులు విశ్రాంతి గహాలు, బంగ్లాలు లేక ఇతర ప్రభుత్వ వసతి సౌకర్యాలకు మాత్రమే వినియోగించుకోరాదని వివక్షా రహితమైన పద్ధతిలో మిగత పార్టీలూ, అభ్యర్థులు అలాంటి వసతి సౌకర్యాలను వినియోగించుకు నేందుకు అనుమతిం చాలన్నారు. వార్తాపత్రికల లోను, ఇతర మీడియాలలోను ప్రజాధనంతో ప్రకటనలు ఇవ్వరాదని ఎన్నికల సమయంలో పక్షపాత పూరితమైన రాజకీయ వార్తల కవరేజి ప్రచారం కోసం ప్రభుత్వ మాస్ మీడియాను ఉపయోగించి దుర్వినియో గానికి పాల్పడకూడదన్నారు. ప్రభుత్వ మాస్ మీడియాలో అధికారంలో ఉన్నపార్టీ విజయ అవకాశాలను మెరుగు పరచడానికి ప్రచారం కోసం పబ్లిసిటీ చేయరాదన్నారు.

నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

నేటి నుంచి గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారులు ఆదివారం తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆత్రేయపురం శాఖ గ్రంథాలయంలో సోమవారం నుంచి పాటశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తామని శాఖ గ్రంథాలయ నిర్వహణ అధికారి నమశివాయ ఆదివారం తెలిపారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారా కలిగే ప్రయోజనాలు, జనరల్ నాలెడ్జ్, నీతి కథలు, వేమన, సుమతి పద్యాలు, వ్యక్తిత్వ వికాసం, చిత్రలేఖనం, క్రాఫ్ట్ వంటి అంశాలు నేర్పిస్తారని అన్నారు ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థులు అందరూ పాల్గొని తమలోని నైపుణ్యాలను ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. **కపిలేశ్వరపురం** శాఖా గ్రంథాలయంలో సోమవారం నుండి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించనున్నట్లు గ్రంథాలయ పాలకురాలు డి.శివకుమారి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలో పుస్తక పఠనం ద్వారా విద్యార్థులను, విద్యావంతులు చేసేందుకు వేసవి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఈనెల 29 నుండి జూన్ 7వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరంలో పాఠశాలల విద్యార్థులకు కథలు చదవడం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, సంగీతం తదితర అంశములపై శిక్షణ ఇస్తారన్నారు శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

చెముడులంకలో మజ్జిగ చలివేంద్రం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో, తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలను ఆదివారం ఏర్పాటుచేశారు.

ప్రజాశక్తి-యంంత్రాంగం

ఆలమూరు ఎండలు అధికంగా ఉన్నాయని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కూటమి నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు, కర్రీ వీరబాబు అన్నారు. జాతీయ రహదారి 216ఎ ప్రక్కన మండలంలోని చెముడులంక సెంటర్ వద్ద టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులతో కలసి మజ్జిగ చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ప్రయాణికుల దాహార్తి తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస నగర్ యూత్ పాల్గొన్నారు. **పెరవలి** మండలం ముక్కామల గ్రామంలో తూము సెంటర్ వద్ద ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వేసవి చలివేంద్రం ప్రారంభించారు వారు మాట్లాడుతూ ముక్కామల గ్రామానికి చెందిన స్నేహితులు 'గూడూరి రామకష్ణ, కట్టా దుర్గాప్రసాద్, కరెళ్ల బాలాజి, జాలాది అబ్బులు, కాలదాసిఆంజనేయులు, వేంద్ర దుర్గా శ్రీను తదితరుల సహకారంతో ఈ చలివేంద్రం ప్రారంభించామన్నారు. మే జూన్ నెలలు చలివేంద్రాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు **ఉండ్రాజవరం** గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఉండ్రాజవరం ఎస్ఐ వి.అప్పలరాజు పాల్గొని, పాదచారులకు మజ్జిగ, చల్లని తాగునీరు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల కారణంగా పాదచారులు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా చలివేంద్రం ద్వారా మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ నల్లే నాగ లోకేష్, ప్రెసిడెంట్ పోతాబత్తుల పరమేశ్వరి, ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **తాళ్లపూడి** పైడిమెట్ల గ్రామంలో నందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నడుస్తున్న వేసవి చలివేంద్రంలో ఆదివారం

ఉండ్రాజవరంలో ఎస్ఐకు స్వాగతం పలుకుతున్న ఫౌండేషన్ సభ్యులు

మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ డి.రవి మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న ఈ చలివేంద్రంలో ప్రతి 10 రోజులకు ఒకసారి మజ్జిగ పంపిణీ చేయాలని ముందుగా అనుకున్న ప్రకారం దాతల సహకారంతో మజ్జిగ అందజేస్తున్నారని అన్నారు.. ఆదివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దాతలు పాల్గొన్నారు.

పైడిమెట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం

చిలకపాడులో అయిదు రోజులు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని మోర్త సెక్షన్ ఎపిఇపిడిసిఎల్ మోర్త - చిలకపాడు 11 కెవి ఫీడర్ నందు ఆర్ డిఎస్ఎస్ పనుల నిమిత్తం చిలకపాడులో సోమవారం నుంచి శుక్రవారం వరకు పాటు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఎపిఇడిసిఎల్ నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వ్యవసాయ, వాణిజ్య, గహ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు. అయిదు రోజులపాటు నిర్వహించే ఈ పనుల వల్ల భవిష్యత్తులో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరుగుతుందని, సరఫరాలో అంతరాలు తొలగిపోతాయని మండల ఎఇ ఎన్.దొరబాబు అన్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా 12 గంటలకు మార్చినట్లు రైతులు గమనించాలని ఆయన కోరారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే 'మానవత' ధ్యేయం

ప్రజాశక్తి-గోపాలపురం

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత ధ్యేయం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు కోరారు. ఆదివారం వాదాలకుంటలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల సమావేశం గడ జోగేంద్ర ప్రసాద్ ఇంటి వద్ద సమావేశం నిర్వహించారు. సంస్థ మండల అధ్యక్షులు ముప్పల కపావర ప్రసాద్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రూ.10 లక్షల విలువచేసే శాంతి రథం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టెన్త్‌లో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు సన్మానాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఇటీవల గ్యాస్ లీకేజీ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నామాల.నిర్మల మంటల్లో మృతిచెందగా, కుమార్తె కళ్యాణి, కుమారుడు కార్తీక్, గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఆ కుటుంబానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రూ.12 వేలు సాయం అందించగా, బాధిత కుటుంబానికి దేవరపల్లి మండలం పద్మ శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ యజమాని ముళ్ళపూడి గంగాధర్ రావు రూ.50వేల సాయం అందించారన్నారు. కార్యక్రమంలో ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సభ్యులు బొలుసు. సత్యనారాయణ, ఎం.హరికష్ణ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మండుతున్న ఎండలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఉష్ణోగ్రతలు పెరగడంతో రద్దీగా ఉండే పల్లెలు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 9 గంటలకే సూర్యుడు ప్రతాపం చూపించడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు చెట్ల కింద, ఇంటికే పరిమితం అవుతున్నారు. ఏప్రిల్ నెలలో ఎండలు ఇలా ఉంటే మే నెల పరిస్థితి ఏంటని భయాందోళన చెందుతున్నారు. ఆదివారం ఆత్రేయపురంలో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దష్ట్యా ఆత్రేయపురం, ర్యాలీ పిహెచ్‌సి వైద్యాధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు సిబ్బంది ద్వారా ద్వారా తెలియపరుస్తున్నారు.

నిర్మానుష్యంగా ఆత్రేయపురం బస్టాండ్ సెంటర్

సామర్థ్యాన్ని మెరుగు పరిచేందుకు టాలెంట్ టెస్టులు

ప్రజాశక్తి-గోపాలపురం

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు, వారిలో శక్తి సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని యండపల్లి శేఖరం బాబు అన్నారు. మండలంలోని సగ్గొండ గ్రామ పంచాయతీ, గోపవరంలో ఎంపిపి, ఎంపియుపి, ప్రభుత్వ పాఠశాల కు చెందిన విద్యార్థులు 150 మంది, శ్రీ సాయి విద్యానికేతన్ 41 మంది విద్యార్థులకు యండపల్లి రామామణి-వెంకటరత్నం మెమోరియల్ టాలెంట్ పరీక్షను వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు శేఖర్ బాబు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్య అనేది బాలల హక్కు అని పిల్లలు క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. విద్య ద్వారా ప్రతి కుటుంబం తో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టాలెంట్ టెస్టులతో విద్యార్థుల కు ప్రతిభ మెరుగుపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువు అభ్యసించి శాస్త్రవేత్తలుగా గొప్ప మేధావులుగా ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షించారు. అనంతరం టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతి క్లాసులో 1,2,3 విజేతలను ముగ్గురు చొప్పున ఎంపిక

విద్యార్థులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేసిన శేఖరంబాబు, కవిత దంపతులు

చేసి 24 మందికి ప్రశంస పత్రాలతో పాటు మెమెంటోలు, ట్రోఫీలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఎనిమిదవ తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన పిట్ట చిన్ని, తొమ్మిదో తరగతి స్కూల్ ఫస్ట్ వచ్చిన కోడూరి చరణ్ తేజకు విద్యార్థులకు ప్రోత్సాహం నింపేందుకు ఎండపల్లి వరలక్ష్మి పేరున హైదరాబాదుకు చెందిన యునైటెడ్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు బుల్లి రాజు రూ.5000 అందిం చినట్లు తెలిపారు. తల్లిదండ్రుల పేరు మీద మూడు సంవత్స రాలుగా విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి బహు మతులు అందజేయడం పట్ల శేఖరం బాబును పెద్దలు అభినంది ంచారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రముఖులు ఉండవల్లి సత్యనారాయణ, ఖాదర్ వలి, సాలి వేణు, యండపల్లి కవిత, మల్లిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసు

నేడు, రేపు పవన్ కళ్యాణ్ రోడ్ షోలు

ప్రజాశక్తి - పిఠాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన అధినేత కూటమి బలపరిచిన జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి పవన్ కళ్యాణ్ గొల్లప్రోలు, పిఠాపురం మండలల్లో రెండు రోజులపాటు రోడ్ షో నిర్వహిస్తున్నట్లు పార్టీ ఎన్నికల కో ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కుమారపురంలోని గోకుల్ గ్రాండ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం గొల్లప్రోలు మండలంలోని చెందుర్తి నుండి ప్రారంభమైన రోడ్‌షో వన్నెపూడి, కొడవలి, బి.కొత్తూరు, పి.తిమ్మాపురం, వెల్దుర్తి, గోకివాడ, కోలంక, జములపల్లి, నరసింగపురం, లక్ష్మీనరసాపురం, విరవాడ, గంగానగరం, విరవ, మంగితుర్తి, మల్లాం, జల్లూరు, కందరాడ, కుమారపురం గ్రామాల్లో సాగుతుందన్నారు. మంగళవారం మండలంలోని చిత్రాడ గ్రామం, గొల్లప్రోలులో పవన్ కళ్యాణ్ రోడ్ షోలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శంకర్ గౌడ్, శశి, వెన్నపు చక్రధరరావు, కురుమళ్ల రాంబాబు, తోలేటి శిరీష, సీతా మహాలక్ష్మి, లాజర్ బాబు, పిల్లా శివ శంకర్, దుర్గ, సతీష్, వెన్నా జగదీష్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

1వ తేదీ నుంచి భీమ్ విజ్ఞాన కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి-అయినవిల్లి

ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వేసవి సెలవుల్లో మే 1వ తేదీ నుంచి భీమ్ విజ్ఞాన కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల నకులరాజు, గోసంగి బంగార్రాజు తెలిపారు. అమలాపురం బుద్ధ విహార్‌లో ఆదివారం డి.వి.లోక్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ్ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసే విధంగా ఉంటాయని, గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులకు వేసవి సెలవుల్లోఉపయోగపడతాయని అన్నారు. అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాలలో భీమ్ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నవారు సంఘ సభ్యులను సంప్రదిస్తే వారికి భీమ్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ వడ్డీ శ్రీనివాసరావు, నేదేడుమిల్లి సత్యనారాయణ, సిహెచ్.రాంబాబు, గడ్డం ప్రదీప్, మంగం సుధాకర్, కుంచే వెంకటేశ్వరరావు, బివిఎస్ఆర్ ప్రసాద్, ఉప్పే నరసింహారావు, నూకపెయ్యి గంగాధర్, కె.రత్నం రాజు, సికిలే తిరుపతిరావు, బి.రవికుమార్, జనిపెల్లి లోవరాజు, కాశి శేషగిరిరావు, జివివి.సత్యనారాయణ, నేరేడిమిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేనుకు నీరు, ప్రతి చేతికీ పని ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కిర్లంపూడి

యువత ప్రతి చేతికి పని ఉండాలి. రైతుల ప్రతి చేనుకి నీరు ఉండాలి. అందుకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. కిర్లంపూడిలో ఆదివారం రాత్రి జరిగిన వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్థానికంగా సాగునీటి విషయంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్లవరం, గోవిందపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రూ.132 కోట్లు అంచనా వేసి రెండుసార్లు శంకుస్థాపన చేసిన వైసిపి ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. పోలవరం ఎడమ కాలువ మట్టిని అధికార పార్టీ నేతలు తరలించుకపోతున్నా అధికారులు ఏమీ చేయలేకపోతున్నారని విమర్శించారు. స్థానిక ఎంఎల్ఎ జూరగుపూడిలో చెరువు భూములను కబ్జా చేసి దర్జాగా తిరుగుతున్నారన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో వందల కోట్లు దోపిడీ చేశారన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకం పని చేయకపోవడంతో 60 వేల ఎకరాలకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. దళితులకు సంబంధించి 27 పథకాలను వైసిపి ప్రభుత్వం తొలగించిందన్నారు. ఎస్‌సి సామాజిక వర్గానికి ఉచిత విద్యుత్తులో వైసిపి ప్రభుత్వం కోతలు విధిస్తుందన్నారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలు ఈ పథకానికి దూరమయ్యారని చెప్పారు.

కిర్లంపూడి సభలో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

రజకులకు అండగా ఉంటా : గిడ్డి

ప్రజాశక్తి - అంబాజీపేట

చంద్రబాబు హయాంలో రజకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ రజకులకు అండగా ఉంటానని కూటమి బలపరిచిన జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ హామీ ఇచ్చారు. గంగలకుర్రులో నేదునూరి కళ్యాణ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు మాట్లాడారు. అనంతరం రజక నాయకుల ఆధ్వర్యంలో అభ్యర్థి గిడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, డి.శ్రీనురాజు, గుడాల ఫణి, డివివి.సత్యనారాయణ, జివి.రాఘవులు, బి.పెదబాబు, అధికారపు వీర వెంకట సత్యనారాయణ, అధికారపు శ్రీనివాసరావు, కమిడి వీర వెంకట సత్యనారాయణ, కమిడి సూర్యనారాయణ, కొత్తపల్లి రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జనసేన అభ్యర్థి గిడ్డి

హోమ్ ఓటింగ్ కోసం 400 మంది సిబ్బంది

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో 85 ఏళ్ల నిండిన, వికలాంగ ఓటర్లకు వారి ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పించడం కోసం 400 మంది ఎన్నికల సిబ్బందితో కూడిన 69 బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 85 ఏళ్ల నిండిన 8,294 మంది ఓటర్లు, 40 శాతం వైకల్యమున్న 19,754 మంది ఓటర్లు ఉండగా, వారికి ఫారం 12డి పంపిణీ చేసినట్లు తెలిపారు. అందులో 85 ప్లస్ కేటగిరీలో 648, పిడబ్ల్యుడి కేటగిరీలో 658 మంది 'ఫారం 12 డి' అందజేసినట్లు తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 69 రూట్స్ ద్వారా ఆయా ఎన్నికల సిబ్బంది తొలి విడతగా మే 2వ తేదీన, రెండో విడత గా మే 8వ తేదీన క్షేత్ర స్థాయిలో పర్యటన చేయనున్నట్లు తెలిపారు. ఆ మేరకు ఓటర్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా రోజుల్లో ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ మాధవీలత తెలిపారు.

నవరత్నాలకు సబ్ ప్లాన్ నిధులు దారుణం

కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్

ప్రజాశక్తి-అంబాజీపేట

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలు పథకాలకు మళ్లించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ అమలాపురం ఎంపీ అభ్యర్థి జంగా గౌతమ్ అన్నారు. మాచవరం మండల ప్రధాన కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి స్వగృహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు నెల్లి వెంకట రమణ అధ్యక్షతన ఆదివారం విలేకరుల సమావేశంలో గౌతమ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. ఎంఎల్‌సి అనంతబాబు కార్ డ్రైవర్‌ను హత్య చేసి కార్‌లో డోర్ డెలివరీ చేసినా, శిరోమండనం కేసులో జైలు శిక్ష పడిన తోట త్రిమూర్తులును మండపేట అభ్యర్థిగా పోటీలో నిలపడంలో దళితులపై సిఎం వైఎస్.జగన్‌కు ఉన్న ప్రేమ తెలుస్తోందన్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నప్పుడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెలిప్యాడ్ పనులు పర్యవేక్షించడం ఎంతవరకూ సబబని ఆయన కలెక్టర్‌ను ప్రశ్నించారు. దీనిపై ఎన్నికల కమిషన్ కూడా దృష్టి సారించాలని ఆయనన్నారు. పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామన్నారు. ఈ నెల 30న పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేటలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తరలి రావాలని ఆయన పిలుపిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ విద్వేష రాజకీయాలను, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి వ్యతిరేక పాలనను ఓడించాలని, బిజెపితో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించాలని ఆయన పిలుపు ఇచ్చారు. జగన్ పాలనలో దళితుల 27 సంక్షేమ, అభివృద్ధి పథకాలను జగన్ రెడ్డి నిలుపు చేశారని, ఎంఎల్ఎల సీట్ల మార్పులో గానీ, సీట్లు నిరాకరించడంలో కానీ ఎక్కువ మంది బలహీన వర్గాలే ఉన్నారని, ఇది వివక్షేనని చెప్పారు. ఈ సమావేశంలో మహమ్మద్ ఆరిఫ్, ఎఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, మాచవరపు శివన్నారాయణ, కొండేటి వెంకటేశ్వరరావు, నేతల నాగరాజు, నాగవరపు నాగరాజు, చిట్టాల రామజోగేశ్వరరావు, సిపిఎం నాయకులు పితాని ఆనందరావు, ఆర్య శ్రీను, ములపర్తి మోహనరావు, అంబటి శ్రీనివాస్, మహ్మద్ ఇస్మాయిల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జంగా గౌతమ్

మహిళలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు జీవితాంతం పరితపించిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ అన్నారు. అయినాపురం నీలంవారి పేటలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తిరుకోటి సురేష్ కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులను కల్పించిన యుగ పురుషుడన్నారు. బిఎస్ఐ కార్యదర్శి కాశి వెంకట రమణ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలంతా సమానమేనని చాటడమే కాక, అణగారిన వర్గాల వారికి, మహిళలకు, కార్మికులకు ఎన్నో హక్కులను కల్పించారని వాటిని రక్షించుకోవడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం ఆర్‌టిసి ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి నిమ్మితి ధర్మారావు డాక్టర్ అంబేద్కర్ ఎవరు..! ఆయన ఏం చేశారు..! అనే పుస్తకాలను మహిళలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోకా రామారావు, డాక్టర్ రొక్కాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు బొంతు నాగరాజు, నీలం చినబాబు, కొమ్మాబత్తుల రఘు, కాట్రు అప్పారావు, పి.నాని, ఎన్.ధర్మరాజు, పి.చిట్టి పాల్గొన్నారు.

టెన్త్ జిల్లా టాపర్‌కు అవార్డు

ప్రజాశక్తి -మామిడికుదురు

పది పరీక్షల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 5వ ర్యాంకు సాధించిన పెదపట్నంలంక జెడ్‌పి పాఠశాలకు చెందిన విద్యార్థిని గిడుగు శ్రీరామదుర్గను, ఆమె తల్లి తండ్రులను మండల కాపు ఉద్యోగ సంఘ నాయకులు ఆదివారం సన్మానించి అభినందించారు. ఉద్యోగ సంఘ నాయకులు విద్యార్థినికి రూ.ఐదు వేలు నగదు అవార్డు అందించారు. చిక్కం ప్రసాద్, మాజీ అధ్యక్షుడు కొమ్ముల రాఘవరావు, వలవల రాజా, నల్లా రామకృష్ణ, డి.శ్రీను, పైడిపర్తి చిన్ని, సంధ్యాల నాయుడు పాల్గొన్నారు.

వైసిపితో ప్రజారంజక పాలన

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రజా రంజకమైన పరిపాలన అందించడమే లక్ష్యంగా జగనన్న వైసిపి మ్యానిఫెస్టోను రూపొందించారని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత గోపాలపురం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తానేటి వనిత మాట్లాడుతూ శనివారం జగనన్న విడుదల చేసిన మ్యానిఫెస్టోని ప్రజలందరూ హర్షిస్తున్నారని తెలిపారు .గత 5 ఏళ్లలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. జగనన్న చెప్పాడంటే చేస్తాడు అంతే అనే నమ్మకం ప్రజల్లో కలిగించారని వివరించారు. ప్రజలకు సుపరిపాలన అందించడంతో జగనే మా నమ్మకం అనే నినాదం ప్రజల్లో నుంచి పుట్టిందని తెలిపారు.